ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 12-04-2026 సంపుటి : 1 సంచిక :295 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## జగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే

# సమాధానమిస్తుంది



అమరావతి: పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. "జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

## మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించండి



కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

## మహిళా రిజర్వేషన్ల పేరుతో కుట్ర

**నియోజకవర్గాల పునర్విభజనకు పన్నాగం**
**అఖిలపక్షంతో చర్చించాకే కేంద్రం ముందుకెళ్లాలి**
**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ డిమాండ్**



దేశ సమాఖ్య వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై అఖిలపక్షంతో చర్చించిన తర్వాతే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలు పేరుతో ప్రధాని మోదీ నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.రాజ్యాంగ అధికరణం '334ఏ' మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తోందని, దాని అమలు కంటే ముందే జనగణన నిర్వహించి, ఆ తర్వాత నియోజకవర్గాల వర్గాల పునర్విభజనకు వెళ్లాలని తెలిపింది.

## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్ ఆసక్తికర కామెంట్లు



మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్‌లో సరదా పోస్టు పెట్టారు.

## మా చమురు కొనండి: ప్రపంచ దేశాలకు ట్రంప్ ఆఫర్

**ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు**



రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కంటే తమ వద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరం వైపు వస్తున్నాయని పేర్కొన్నారు.

## యనమల రామకృష్ణుడు ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు ఆరా

తుని గ్రామీణం: మాజీ మంత్రి యనమల రామకృష్ణుడి ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. ఫోన్‌లో ఆయన్ను పరామర్శించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన గుండెకు స్టెంట్ వేయించుకున్నారు.



## ఆ వార్తలు అవాస్తవం.. ఆరోగ్యంగానే నాదెండ్ల భాస్కర్ రావు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు ఆరోగ్యంగానే ఉన్నట్లు ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని ఎంత వరకు అమలు చేసిందని ప్రశ్నించారు.**

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పాలన అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. " సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి ఎన్నిసార్లు వెళ్లారో.. ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు.



## రాజధాని అంటే వైకాపాకు నవ్వులాటలా ఉంది



- అమరావతిని అభివృద్ధి చేస్తే చంద్రబాబుకు పేరొస్తుందని విషం చిమ్ముతున్నారు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 'రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతికి లోక్‌సభలో అన్ని పార్టీలూ మద్దతు పలికాయి.

## ఐలాపురంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై స్టే లేదు



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురంలో హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఐలాపురం భూములపై 1998లో హైకోర్టు స్టేటస్ కో ఉందని, ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ అనే వ్యక్తి ఫాంహౌస్ నిర్మించుకున్నాడని చెప్పారు.

## హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా వాసిరెడ్డి ప్రభునాథ్

**రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా వాసిరెడ్డి ప్రభునాథ్ గెలుపొందారు. ఆయనకు 832 ఓట్లు రాగా, సమీప అభ్యర్థి జీవీఎస్ కిశోర్‌కుమార్ 807 ఓట్లు పొందారు.**



తెదేపా, జనసేన లీగల్ సెల్, ఐలు (అఖిల భారత న్యాయవాదుల సంఘం), ఐఏఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) మద్దతుతో ప్రభునాథ్ బరిలోకి దిగారు.

## తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతది!



ములుగు: అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందన్న దుష్ప్రచారాన్ని మంత్రి సీతక్క ఖండించారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతదని హెచ్చరించారు. ములుగులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు రూ.11,650కు ఫోన్లు కొంటే.. రూ.14వేలు అని చెబుతున్నారని ఆగ్రహం

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు

గాయత్రి వార్తలు

రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.విందు కార్యక్రమంలో భేటీ శనివారం హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో వేం నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలియజేస్తూ, పుష్పగుచ్ఛం అందించారు.గిరిధర్ రెడ్డి ఆకాంక్ష:"రాజ్యసభలో తెలంగాణ వాణిని వేం నరేందర్ రెడ్డి గారు మరింత బలంగా వినిపించాలి. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వారు కీలక భాగస్వామ్యం వహించాలని కోరుకుంటున్నాను."పాల్గొన్న ఇతర ప్రముఖులు ఈ అభినందన కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి తో పాటు మరికొంత మంది ప్రముఖులు కూడా పాల్గొన్నారు: శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు శ్రేయోభిలాషులు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు

గాయత్రి వార్తలు



చింతలపూడి మండలంలోని వైస్సార్సీపీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు జరిగాయి. చింతలపూడి వెలమపేటలో గల పూలే విగ్రహానికి నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జి కంభం విజయరాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైసీపీ మండల, జిల్లా స్థాయి అనుభంద విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**-పాల్గొన్న.దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు.డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.**

గాయత్రి వార్తలు



శనివారం ఒంగోలు వైసిపి జిల్లా పార్టీ ఆఫీస్ లో మహాత్మా జ్యోతి రావు పూలె 199 వ జయంతి సందర్బంగా నివాళి అర్పిస్తున్న దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.జిల్లా పరిషత్ ఛైర్మేన్ బూచేపల్లి వెంకాయమ్మ.మాజీమంత్రి సంతనూతలపాడు ఇంచార్జ్ మేరుగ నాగార్జున.రాష్ట్ర కార్యదర్శులు కె. ఆదెన్న. బొట్ల రామారావు.కె. వి. రమణా రెడ్డి. వై. వెంకటేశ్వర రావు. పీడీసీసీ.బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య.కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి.జిల్లా బి సి. సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆకస్మిక తనిఖీ

గాయత్రి వార్తలు



ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేయడంతో ఆసుపత్రి సిబ్బంది షాక్ అయ్యారు. సాయంత్రం 4 గంటలకు ఆసుపత్రిలోకి వెళ్ళిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రోగులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై తీశారు. ఆసుపత్రిలో సంతృప్తికరంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు రోగులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేదలు వస్తుంటారని వారికి ఇక్కడ అంకిత భావంతో సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించారు. ఆసుపత్రిలో ఇటీవల జనరేటర్ సౌకర్యం కల్పించారని, ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ప్రతిపాదనలు పంపి, ఓటి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో సాధారణ అవసరాలు గుర్తించి, ఇతరత్రా ఏర్పాట్లను దాతలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేయిస్తామన్నారు.

# పూలే ఆశయాలను కొనసాగించాలి

గాయత్రి వార్తలు



మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ పిలుపునిచ్చారు. పూలే 199 వ జయంతి వేడుకలను స్థానిక ఆర్టీసీ డిపో లో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి యువత కార్మికులు ఉద్యోగస్తులు పూలే ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చూపాలన్నారు. అనంతరం పూలే జయంతి సందర్భంగా డిపో మేనేజర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కే టి మూర్తులు, ఎల్ వి ఎస్ నారాయణ, ఎన్ నారాయణ, కే ప్రవీజ్, ఏ బి జి ఎస్ రావు, జె శ్రీను, ఎస్ సి హెచ్ బాబు, గ్యారేజీ సురేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ జిల్లా ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో గల పూలే విగ్రహానికి నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# జంగం గుంట్ల పాలెం గ్రామ సమీపంలో. ఘోర రోడ్డు ప్రమాదం

గాయత్రి వార్తలు





మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంగుంట్లపాలెం గ్రామం దగ్గర ఈరోజు అనగా 11-04-2026 మధ్యాహ్నం 12:35 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగినది. మక్కెన వారి పాలెం, నరసరావుపేటలో రాత్రి పెళ్లి చూసుకుని ఉదయం గుంటూరు వైపు బయలుదేరిన దీపక్, చాణిక్య తదితరులు వారు ప్రయాణిస్తున్న సుజుకి డిజైర్ కారు నం. ఏపీ 39 కే హెచ్ 2616లో సత్తనపల్లి వైపు నుండి గుంటూరు వైపు వెళ్తుండగా, ఇదే సమయంలో జొన్నలగడ్డ ప్రసూన, భర్త బాంబే సుబ్రహ్మణ్యం వారు కుటుంబ సభ్యులతో గుంటూరు నుండి సత్తెనపల్లి వైపు మరొక కారులో బయలుదేరి జంగంగుంట్లపాలెం వద్దకు చేరుకోగా,రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనగా, రెండు వాహనాల్లో ఉన్న వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినవి.గాయపడిన వారిలో: గుమ్మడిల్లి దీపక్, తండ్రి సాంబశివరావు, ఐపిడీ కాలనీ, గుంటూరు జొన్నలగడ్డ ప్రసూన, బాంబే సుబ్రహ్మణ్యం వారికి తీవ్రమైన గాయాలు అయినవి.గాయపడిన వారిని గుంటూరు రమేష్ హాస్పిటల్‌కు తరలించగా, కొంతమందిని 108 అంబులెన్స్ ద్వారా గుంటూరుకు తరలించారు.మొత్తం ముగ్గురు వ్యక్తులు సీరియస్ స్థితిలో ఉన్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలు అయినవి.తదుపరి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# ఘనంగా పూలే జయంతి నివాళులర్పించిన దళిత బహుజన నాయకులు

గాయత్రి వార్తలు



సామాజిక విప్లవకారుడు, బహుజన వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు కనిగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి దళిత బహుజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, మహిళా సాధికారతకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజ స్థాపన కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా బహుజన బిడ్డలు విద్యావంతులైనప్పుడే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని పూలే ఆనాడే చాటిచెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలకు అనుగుణంగా బహుజన సంక్షేమానికి పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసిన్,వైసీపీ యసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్,వెలుతుర్ల మీరవాలి, రజక సంఘం కనిగిరి మండల అధ్యక్షుడు పులి రాయుడు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, రజక సంఘం టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బలసాని యెహోషువ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛరథం ప్రారంభం.

గాయత్రి వార్తలు




స్వచ్ఛ గ్రామ రూపకల్పనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి ప్రతిగా నిత్యావసర సరుకులను అందించే స్వచ్ఛ రథాన్ని రెడ్డిగూడెంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలు తమ వద్ద ఉన్న పాత సామగ్రిని ఇచ్చి ప్రతిఫలంగా నిత్యావసరాలు పొందవచ్చన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని తెలిపారు.ప్రజల నుంచి పాత ప్లాస్టిక్ డబ్బాలు, మిల్క్ ప్యాకెట్లు, పాలిథిన్ కవర్లు, ఐరన్, స్టీల్ వంటి 29 రకాల వస్తువులను సేకరించి అందుకు ప్రతిగా కొబ్బరినూనె, సర్ఫ్, నూనె, గోధుమపిండి, మినపప్పు, కంపర్ట్ వంటి 12 రకాల సరుకులను అందజేస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడించారు. దీన్ని సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే

గాయత్రి వార్తలు
ఆధునిక భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కొనియాడారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా స్థానిక హై స్కూల్ వద్దగల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. మహాత్మా గాంధీ కంటే ముందే సమాజంలో సంస్కరణల కోసం, అంటరానితనం నివారణ కోసం, సామాజిక న్యాయం కోసం, రాజకీయ అధికారం కోసం,కుల, మత, లింగ మొదలైన సామాజిక వివక్షతలపై, రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే అనేకమంది సంఘసంస్కర్తలు ఈ సమాజ ఉద్ధరణకు ముందుకు వచ్చారన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఆనాడే బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవ చేశారన్నారు. సమాజంలో ఉన్న వివక్షత తొలగించి, విద్యా వ్యాప్తి కోసం ఆ మహనీయులు చేసిన పోరాటం అనన్య సామాన్యమన్నారు. నేడు ఈ సమాజం ఇంత ముందడుగు



వేసిందంటే ఆ మహానుభావుల యొక్క ఆశయాలు, త్యాగాలు, కృషి కారణమన్నారు.
1

# సామాజిక విప్లవ జ్యోతి పూలే జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్

గాయత్రి వార్తలు
దాదాపు 200 సంవత్సరాల క్రితమే సమాజంలోని అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం కృషి చేసి సమ సమాజ స్థాపనకు పాటుపడిన జ్యోతిబాపూలే భావితరాలకు ఆదర్శంగా నిలిచిపోతారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు, శనివారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలోపూలే 200 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు మునుపు జాయింట్ కలెక్టర్ పి.సి.ఆర్ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జరిగిన వేడుకలలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రెసిడెంట్ షణ్ముఖ



రెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ చైర్మన్ షణ్ముగం, బీసీ అధికారి రబ్బానీ భాష తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అప్పటి సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, మూఢనమ్మకాలు రూపు మాపడడానికి విశేష కృషి చేసిన ఘనత పూలే కే దక్కుతుందన్నారు. అదేవిధంగా 1848 వ సంవత్సరంలో దేశంలో మొదటిసారి బాలికల పాఠశాలను తన సతీమణి సావిత్రిబాయి తో కలసి ఏర్పాటుచేసి మహిళ విద్యకు జీవం పోశారని కొనియాడారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఆనాటి పరిస్థితులపై పోరాటం చేసి సఫలీకృతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలోవన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ శణ్ముగ రెడ్డి , టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీ సునీల్ చౌదరి , టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి బీసీ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ షణ్ముగం , వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీ రవీంద్ర రాజు , విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీ దయాకర్ , బీసీ నాయకులు శ్రీ శివకుమార్ , శ్రీ ప్రసాద్ , గోపి , శ్రీమతి హేమావతి లావణ్య , శ్రీమతి సుమిత్ర కుసుమ , శ్రీ మునస్వామి , శ్రీ వెంకటేష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రమణయ్యపేటలో పూలే జయంతి

### – సేవా దృక్పథంతో ఉచిత కంటి వైద్య శిబిరం

గాయత్రి వార్తలు
– సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రమణయ్యపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సౌజన్యంతో భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తోపాటు కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి



ఘన నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ మహాత్మా పూలే ఆశయాలను ఆచరణలో చూపిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పూలేకు నివాళులు అర్పించడం మాత్రమే కాకుండా, పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా ఆయనకు నిజమైన గౌరవం చెల్లించినట్లవుతుందని అన్నారు. నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక విప్లకారుడిగా మహాత్మా పూలే చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు చదువు యొక్క ప్రాధాన్యత ను గుర్తించి తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి అనగారిన



వర్గాలకు అక్షర దీపంగా వెలిగించిన జ్యోతిరావు పూలే నిజమైన మహాత్ముడు అని పేర్కొన్నారు . అనంతరం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 120 మందికి పైగా ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోగా, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సిరియాల కొండబాబు ,కొండా వినాయక్, పాలికి సతీష్, మహేష్, , తాటికాయల వీరబాబు, శ్యామ్, నూకరాజు మాస్టారు , గుబ్బల అప్పారావు, పెంకే గోపి తదితరులు పాల్గొన్నారు.
5

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గాయత్రి వార్తలు
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం మండపేట పట్టణం 11వ వార్డ్ ,న్యూకాలని లో ను టి డి పి ఇంచార్జ్ కొవ్వాడ అప్పన్న బాబు , 10వ వార్డ్ పాతపేట లో జక్కుల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ కొవ్వాడ అప్పన్నబాబు, మాజీ కౌన్సిలర్ పోలిమాటి ఆనంద్ బాబు, నేరేడుమిల్లి సత్యనారాయణ, జక్కుల నరేంద్రకుమార్, పిట్టా రాజబాబు, జంగం రాజేష్ బాబు, గుండుపల్లి చంద్రశేఖర్, కొండేటి సత్తిబాబు, పిట్టా చినబాబు, పోలేపల్లి జోషి, విప్పర్తి సింహాచలం, యాదాల తాతారావు



# అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే - అంద్రాజు శ్రీనివాసరావు



గాయత్రి వార్తలు
అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళలు మరియు అణగారిన వర్గాల ప్రజలకు విద్యనందించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి మొట్టమొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, మహిళలకు విద్యను అందించిన ఘనత జ్యోతిరావు పూలేదని తెలిపారు. అన్ని వర్గాల కోసం సత్యశోధక్ సమాజ్ స్థాపించి కులరహిత సమాజం కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే గొప్ప రచయితగా అనేక గ్రంథాలు రచించి తన గ్రంథాల ద్వారా ప్రజా చైతన్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు. తిరుమాని చిన్ని కృష్ణ, కొపనాతి శంకర్, తిరుమలశెట్టి ఈశ్వర పరశు రాముడు,కొపనాతి బంగార్రాజు, పొన్నాల తాతారావు, కొపనాతి రాము, తిరుమలశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు జ్యోతిబా పూలే చేసిన కృషి మరువలేనిది - క్రిస్టిన



గాయత్రి వార్తలు
సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే ఆదర్శనీయుడని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువరానిది అన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సీఈవో జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ కృష్ణ మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానులే అని పోరాటం చేసి, పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్, రత్నబాబు, నాగరాజు, కోటయ్య మల్లికార్జున్,తోట ఉషాదేవి ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల లో మిన్న అన్నదానం నారాయణ సేవ పుణ్య కార్యక్రమం



గాయత్రి వార్తలు
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం మహా అన్నదానం కార్యక్రమమునకు ఈరోజు దాతలుగా 150 మందికి సహకరించిన వారు ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి ఓపిచర్ల, లక్ష్మీ నరసింహ మార్బుల్స్ నరసరావుపేట రోడ్డు కారంపూడి, మరో 150 మందికి కీర్తిశేషులు యేచూరి సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు యేచూరి అన్నపూర్ణమ్మ కుమారుడు యేచూరి ఫణేంద్ర ధర్మపత్ని ప్రియాంక మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, గుండా ప్రసన్న, పల్లా పద్మ, సూరే. గీత, బళ్లారి పార్వతి, కోట వరలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు ఈ

# మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన జ్యోతిబా పూలే

**– మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేశారు**
**– ఏలూరులో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు**
**– వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్.**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

సామాజిక సంస్కరణలతో పాటు మహిళా విద్యకు పాటిపడిన మహా వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ లు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఆర్ధికంగా గానీ, సామాజికం గానీ ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు విద్య చాలా అవసరమని మహాత్మా జ్యోతిబా పూలే ఆనాడే చెప్పారని, చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా సమాన హక్కుల కోసం పోరాడారని, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహిళలు గుమ్మం దాటడానికి కూడా ఆలోచించే ఆ రోజులలో మహిళలు విద్యకు కృషిచేసిన మహా వ్యక్తి జ్యోతిబా పూలే అని. ఆయన సహచరి సావిత్రిబాయికి గురువుగా మారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, మెరుగైన సమాజ స్థాపనకు పూలే కృషిచేశారని కలెక్టర్ ఈసందర్భంగా గుర్తుచేశారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని తెలిపారు. పేదవర్గాల అభివృద్ధికి పూలే చేసిన సేవలు నేటి తరం వారికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిబా పూలే ఒకరని, బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం పూలే అని, 200 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి అన్నారు. . స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారన్నారు.ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ సమాజంలోని వెనుకబడిన వర్గాలు విద్య, మానవ హక్కులు కోసం మహాత్మా జ్యోతిరావు పూలే అలుపువెరగని పోరాటం చేశారన్నారు. అత్యంత వెనుకబడిన కులాలు వారికి అభివృద్ధి, సంక్షేమ కోసం పూలే ఎంతగానో కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ఉన్న మహానాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిబా పూలే భావాలు, ఆశయాలను ప్రజలలోనికి తీసుకువెళ్లాలన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , వాటిని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలు అభ్యున్నతికి వారికి సామాజిక న్యాయం అందించేందుకు తన జీవితాన్ని పూలే అంకితం చేశారన్నారు. సమాజంలో అసమానతలు తోలగడానికి పూలే ఎంతో శ్రమించారన్నారు. బిసి ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా బి సి సంక్షేమ శాఖా అధికారి ఆర్. నాగరాణి , బి సి కార్పోరేషన్ ఈ డి ఎన్ .పుష్పాలత, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర రావు, పర్యాటకాధికారి పట్టాభిరామయ్య, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, వివిధ సంఘాల నాయకులు సిహెచ్. కట్లయ్య, మేతర అజయ్ బాబు, వివిధ శాఖల అధికారులు, విద్యార్ధిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి మండలం వాడి గ్రామంలో హై టెన్షన్

**– ధర్పల్లి సిఐ బిక్షపతి ఆధ్వర్యంలో పోలీసుల భారీ మొహరింపు**
**– బిజెపి కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్వాదం**
**– భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలింపు**



గాయత్రి వార్తలు

ధర్పల్లి మండలంలో చాలా గ్రామాలలో ఏప్రిల్ 4న కురిసిన అకాల వడగళ్ల వర్షాలకు పంట నష్టపోయామని రైతులకు ఎలాంటి న్యాయం చేశారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బహిరంగ చర్చకు వాడి గ్రామానికి రావాలని శుక్రవారం భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి సవాల్ విసిరారు.శనివారం పోలీసుల మోహరింపు ఉన్నపటికీ పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు వాడి గ్రామం కు చేరుకొని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చర్చకు రావాలని డిమాండ్ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నించగా పోలీసులకు బీజేపీ నేతలకు వాగ్వాదం జరిగి, ఉద్రిక్తంగా మారింది.బిజెపి నాయకులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు




గాయత్రి వార్తలు

రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.విందు కార్యక్రమంలో భేటీ శనివారం హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో వేం నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలియజేస్తూ, పుష్పగుచ్ఛం అందించారు.గిరిధర్ రెడ్డి ఆకాంక్ష:"రాజ్యసభలో తెలంగాణ వాణిని వేం నరేందర్ రెడ్డి గారు మరింత బలంగా వినిపించాలి. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వారు కీలక భాగస్వామ్యం వహించాలని కోరుకుంటున్నాను."పాల్గొన్న ఇతర ప్రముఖులు ఈ అభినందన కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి తో పాటు మరికొంత మంది ప్రముఖులు కూడా పాల్గొన్నారు: శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు శ్రేయోభిలాషులు.

# పాత,కొత్త సమన్వయంతో పనిచేస్తే బలమైన శక్తిగా పనిచేస్తాం

**– సుమారు.రూ.6 కోట్లతో గ్రామ అభివృద్ధి చేశాం**
**– పంచాయతీ సెక్రటరీ పై మండిపడ్డ రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి**





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

నూజివీడు మండలం యనమందల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా స్థూపాన్ని ప్రారంభించి జెండా ఎగరవేసిన అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన, మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు జాయిన్ అయిన వై, సి, పి,పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేస్తే గ్రామ అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.కార్యకర్తలు మాట్లాడుతూ ఎస్సీ పేటలో రోడ్లు,శానిటేషన్,మరియు డ్రైనేజీ, వ్యవస్థ సక్రమంగా లేదని త్వరలో నిర్మించాలని కోరగా త్వరలో పనులు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ముస్లీం ఏరియాలో శానిటేషన్ పూర్తిగా అధ్వానంగా ఉందని శానిటేషన్ మెరుగుపరచాలని అవార్డు మాజీ సభ్యులు మంత్రిని కోరగా పంచాయతీ సెక్రటరీ పై మంత్రి మండిపడ్డారు.మెరుగుపరచాలని ఆదేశించారు. రేగుంట నాయకులు మాట్లాడుతూ యనమందల గ్రామానికి మూడు నీటి చెరువులు ఉన్నాయని రేగుంట గ్రామాన్ని ప్రత్యేక గ్రామంగా ఏర్పడితే మా గ్రామ అభివృద్ధికి ఒక చెరువు కేటాయించాలని మంత్రిని కోరారు. గ్రామాల పెద్దలు సమీక్షించుకొని గ్రామ అభివృద్ధి కోసం ఒక నిర్ణయానికి వస్తే తప్పనిసరిగా చెరువు కేటాయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.మరి కొంతమంది నాయకులు మాట్లాడుతూ రేగుంట గ్రామానికి ఒక ఆర్టీసీ బస్సు కావాలని కోరగా మంత్రివర్యులు త్వరలో రేగుంట,యనమందల గ్రామాల మీదుగా నూజివీడు పట్టణానికి ఒక ఆర్, టి, సి,బస్సు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశించారు. కొంతమంది నాయకులు మాట్లాడుతూ గత పార్టీలో నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగుదేశం పార్టీలో చేరి పెత్తనం చేలాఇస్తున్నారని సీనియర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారని, త్వరలో సర్దుబాటు చేయాలని మంత్రివర్యులను కోరగా త్వరలో సమస్య పరిష్కరించి అందరూ ఒక కుటుంబముగా అభివృద్ధి కోసం పని చేయాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల వారికి వెన్నుముక వంటిదని,ఒక కుటుంబ లాంటి పార్టీ అని కుటుంబంలో అన్నదమ్ములుగా అందరూ కలిసి పనిచేసి గ్రామాల అభివృద్ధికి పనిచేయాలని మంత్రి కోరారు. ఎస్టి కాలనీకి చెందిన మహిళ మాట్లాడుతూ మా కాలనీలో విద్యుత్ స్తంభాలు ప్రమాదాల అంచునకు దగ్గరగా ఉన్నాయని సరిదిద్దాలని కోరాగా మంత్రివర్యులు విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ త్వరలో విద్యుత్ స్తంభాలు మార్చి కాలనీ ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 22ఏ జాబితాను సరిదిద్ది రెవెన్యూ సమస్యలు పరిష్కరించి త్వరలో రైతులకు మేలు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యులు. పార్టీ ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే పార్టీ నామినేట్ పోస్టులు ఇచ్చామని ఇది నా సొంత అజెండా కాదని, అందరూ అర్థం చేసుకుని అభివృద్ధికి పనిచేయాలని కార్యకర్తలను కోరగా మీ ఆదేశాల మేరకు కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చిన కూటమి నాయకులు కార్యకర్తలు. అనంతరం కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై కొంతమంది ఇతర పార్టీ నాయకులు మంత్రివర్యుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిపూలే 200 జయంతి సందర్భంగా, ఘననివాళులు అర్పించిన, మోకుదెబ్బ రమేష్ గౌడ్

గాయత్రి వార్తలు

వరంగల్,హన్మకొండ జిల్లా ల బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో శనివారం ములుగు రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతి పూలే 200 జయంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్,హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్,డా.చిర్ర రాజు గౌడ్ తదితరులతో పాటు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**– ఆర్టీసీ విజయవాడ జోనల్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జూట్ మిల్లు సెంటర్ వద్ద ఉన్న పూలే గారి విగ్రహానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విప్లవానికి పునాది వేసిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు భారత సమాజాన్ని మార్గనిర్దేశం చేసినవని కొనియాడారు.. సమాజంలో అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఆయన ఆశయాలు నేటికీ ప్రాసంగికమని తెలిపారు. పూలే గారు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి పండు, 44 వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, నాయకులు సరిది రాజేష్,బోండా రాము నాయుడు, బొత్స మధు, కొండల ప్రసాద్, లక్కింశెట్టి కిరణ్, గొడవర్తి నవీన్, అచ్యుత్, కొండేటి రమేష్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులర్పించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



చింతలపూడి మండలంలోని వైస్సార్సీపీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు జరిగాయి. చింతలపూడి వెలమపేటలో గల పూలే విగ్రహానికి నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జి కంభం విజయరాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైసీపీ మండల, జిల్లా స్థాయి అనుభంద విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.